**ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.**

పత్రికా ప్రకటన. తేదీ.01.08.2024.

## నగరంలోని ఆటో యజమానులు మరియు డ్రైవర్లలతో సమావేశం నిర్వహించిన ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి.

నగరంలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి మనం తీసుకునే చిన్న చిన్న జగ్రతలతో ట్రాఫిక్ సమస్యను కొంతవరకు తగ్గించవచ్చు అన్న సదుద్దేశంతో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు, అవగాహన కల్పించాలి అని ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. కె. చక్రవర్తి గారి పర్యవేక్షణలో ది.01.08.2024వ తేదీన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం నందు నగరంలోని ఆటో యజమానులు మరియు డ్రైవర్లలతో సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో ట్రాఫిక్ డి.సి.పి. మాట్లాడుతూ...... నగరంలోని ట్రాఫిక్ రద్దీ మరియు భద్రత విషయంలో పలు సూచనలు అందించడం జరిగింది. సమర్ధవంతమైన డ్రైవర్ లను నియమించాలని, ఎప్పటి కప్పుడు వాహన ఫిట్నెస్ చూసుకోవాలని, ఆటోలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయరాదని సూచనలు చేశారు మరియు ఎవరైనా ఫిట్నెస్ సరిగా లేకున్నా, డ్రైవర్ లు ఎక్కడ పడితే అక్కడ ఆటోలను ఆపి ఇతర వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించిన చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగు తుంది అని, ఆటోలను పబ్లిక్ రోడ్డు పై కాకుండా పార్కింగ్ ప్రాంగాణాలలోనే పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని దీని వలన ఇతరులకు అసౌకర్యం కలుగకుండా ఉంటుందని తెలియజేసారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించకుండా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు.

ఈ సమావేశం లో ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి తోపాటు ట్రాఫిక్ ఏ.సి.పి., ఇన్స్పెక్టర్లు, సిబ్బంది మరియు ఆటోల యాజమాన్యాలు మరియు డ్రైవర్లు సుమారు 100 మంది పాల్గొన్నారు.